TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

**విలేఖరులు కావలెను**

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలని అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..


సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :155 prajadivvs57@gmail. com ఆదివారం 26 ఏప్రిల్ 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-

## అంతరిక్షంలో హైదరాబాద్ కీర్తి

### శ్రీహరికోటకు 'విక్రమ్-1' పయనం



**జెండా ఊపి సాగనంపిన సీఎం రేవంత్ రెడ్డి**

**దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్**

**శంషాబాద్ స్కైరూట్ సంస్థలో సందడి**

**త్వరలోనే నింగిలోకి 'విక్రమ్'**

అది శంషాబాద్‌లోని ఒక రహస్య ప్రయోగశాల.. అక్కడ నెలకొన్న నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ ఒక భారీ వాహనం కదిలింది. చూడటానికి సాదాసీదాగా కనిపిస్తున్నా, దాని గర్భంలో కొన్ని వందల కిలోల బరువును అంతరిక్షంలోకి మోసుకెళ్లే అద్భుత శక్తి దాగి ఉంది. భారతదేశపు అంతరిక్ష చరిత్రలో ఒక ప్రైవేట్ సంస్థ సాగించబోతున్న అతిపెద్ద సాహసానికి ఆ వాహనమే నాంది. అదే హైదరాబాద్ గడ్డపై ప్రాణం పోసుకున్న 'విక్రమ్-1'. నిన్నటి వరకు ప్రయోగశాలకే పరిమితమైన ఈ రాకెట్, ఇప్పుడు అనంత విశ్వంలోకి దూసుకెళ్లేందుకు తన మొదటి అడుగు వేసింది. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపి సాగనంపడంతో, ఈ రాకెట్ తన లక్ష్యస్థానమైన శ్రీహరికోట వైపు ప్రయాణాన్ని ప్రారంభించింది.

## అజారుద్దీన్, కోదండ రామ్‌కు ఊరట

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్ 2




తెలంగాణ రాజకీయాల్లో

# కొత్త శకం

### 'తెలంగాణ రాష్ట్ర సేన'ను ప్రకటించిన కవిత

**పార్టీ పేరు, జెండా, ఎజెండా వెల్లడి**

**మూడు ప్రధాన పార్టీలే లక్ష్యంగా విమర్శలు**

**సామాజిక తెలంగాణే ధ్యేయం**

**ప్రజల కోసం 'టీఆర్ఎస్' పునరాగమనం**

తెలంగాణ రాజకీయ యవనికపై శనివారం ఒక కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నూతన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభిస్తూ 'తెలంగాణ రాష్ట్ర సేన' పార్టీని ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె పార్టీ పేరు, జెండా, ఎజెండాను వెల్లడించారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు (బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ) ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని, అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆమె స్పష్టం చేశారు. సభను ఉద్దేశించి కవిత ప్రసంగిస్తూ.. తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడిన వారంతా నేడు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. "బీఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం,

మిగతా లో



## సీఎం అవుతా..

**గన్‌పార్క్ వద్ద అమరవీరులకు కవిత నివాళి**

**కొత్త విప్లవానికి నాంది అన్న టీఆర్ఎస్ అధినేత్రి**

**రాష్ట్రంలో 'కర్కోటకుడి' పాలన**

ముఖ్యమంత్రి రేవంత్‌పై నిప్పులు!





బంజారాహిల్స్‌లోని నివాసంలో పూజలు చేసిన అనంతరం భర్త అనిల్‌తో కలిసి అత్తామామలు దేవనపల్లి రాంకిషన్ రావు, నవలత ఆశీర్వాదం తీసుకున్న కవిత.







## నేటి నుంచే 'డిజిటల్' జనగణన

**మీ వివరాలు మీరే నమోదు చేసుకోవచ్చు!**

**మే 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు అవకాశం**

**వెబ్ పోర్టల్‌ను ప్రకటించిన భారతీ హోళికెరి**

**తెలంగాణలో తొలిసారి కులగణన**

**ఇంటింటికీ రానున్న ఎన్యుమరేటర్లు** 2

## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

### ఇంకా అజ్ఞతంలోనే గణపతి తదితరులు

**తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి** 2




## ఆర్టీసీ బలోపేతమే లక్ష్యం



2

**సమ్మె సమయంలో కార్మికులతో చర్చించి పరిష్కరించగలిగాం**

**ప్రజాప్రతినిధులతో జూమ్ కాల్‌లో చర్చించిన మంత్రి పొన్నం**



## నన్ను వివాదంలోకి లాగడం సరికాదు

**మాజీ ఆర్మీ చీఫ్ నరవణె**

**'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' వివాదంపై స్పందన**

**అది ముగిసిన అధ్యాయమని వెల్లడి**


భారత సైన్యానికి నాయకత్వం వహించిన మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవణె, తన అముద్రిత ఆత్మకథ 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై నెలకొన్న రాజకీయ వివాదంపై అసహనం వ్యక్తం చేశారు.

## దేశవ్యాప్తంగా భానుడి భగభగలు

**పలు రాష్ట్రాలకు 'వడగాల్పుల' హెచ్చరిక**

**ఏప్రిల్ నుంచి జూన్ వరకు తీవ్ర ప్రభావం**

**రాత్రిపూట వీస్తున్న వేడి గాలులు**






## హర్మూజ్‌లో అమెరికా సైనిక ఆంక్షలు

**అణ్వాయుధ కార్యక్రమాలు వీడే వరకు సైనిక ఒత్తిడి తప్పదు**



# అజారుద్దీన్, కోదండ రామ్‌కు ఊరట

**గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

# సీఎంతో పోలీస్ అధికారుల భేటీ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐసీసీసీలో సీనియర్ పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. డీజీపీ ర్యాంక్ ప్రమోషన్ పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారులు వి.వి. శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేష్ భాగవత్, చారు సిన్హా, డా. అనిల్ కుమార్, వి.సి. సజ్జనార్ లు కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వీరికి డిజిలుగా ప్రమోషన్లు ఇచ్చింది. దీంతో వీరు సిఎం కలిసారు.

# మెట్రో ఛైర్మన్‌గా సీఎస్ రామకృష్ణారావు




**ప్రజానావ, హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ భాగస్వామ్య సంస్థ ఎల్ అండ్ టీ చేతిలో ఉన్న వాటాలన్నీ స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏప్రిల్ 30వ తేదీలోగా సుమారు రూ. 15 వేల కోట్ల డీల్ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానుంది. ఈ మార్పుల నేపథ్యంలో మెట్రో రైల్ బోర్డులో కీలక నియామకాలు కూడా జరిగాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును బోర్డు ఛైర్మన్‌గా నియమించింది. మెట్రో ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్ కొనసాగనున్నారు. అలాగే బోర్డు డైరెక్టర్లుగా జయేశ్ రంజన్, వికాస్ రాజ్, ÷నాన్స్ సెక్రటరీ సుల్తానియా, అలాగే శివధర్ రెడ్డిని తెలంగాణ సర్కార్ నియమించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో రైల్ నిర్వహణ, విస్తరణ, భవిష్యత్తు ప్రణాళికలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రానున్నాయి. షేర్ అలాట్‌మెంట్‌కు కూడా ఆమోదం లభించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

**టీటీడీ మాజీ మెంబర్ శివకుమార్‌కు నోటీసులు**



తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో సాక్ష్యాధారాల సేకరణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా మరో కీలక వ్యక్తికి నోటీసులు జారీ చేసింది. యుగ తులసి ఫౌండేషన్ ఛైర్మన్, టీటీడీ మాజీ సభ్యులైన కె. శివకుమార్ ఈ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ విచారణను ఎదుర్కోనున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక సమాచారం సేకరించేందుకు శివకుమార్‌కు అధికారులు నోటీసులు పంపారు. మే 28వ తేదీన విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ విచారణ జరగనుందని సిట్ అధికారులు తెలిపారు. కేసీఆర్ హయాంలో రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీల ఫోన్లను ట్యాపింగ్ చేశారనే ఆరోపణలపై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ కాగా, తాజాగా సాక్షుల విచారణలో భాగంగా శివకుమార్‌ను పిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్యాపింగ్ బాధితుల్లో శివకుమార్ పేరు ఉందా? లేదా? దీనికి సంబంధించిన ఇతర వివరాలు ఏమైనా ఆయనకు తెలుసా? అనే కోణంలో అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వేదికగా చేసుకుని జరుగుతున్న ఈ విచారణ, ఈ కేసును మరింత సమగ్ర సమాచారాన్ని ఛేదించే దిశగా ఈ విచారణ సాగనున్నట్లు తెలుస్తోంది. మే 28వ తేదీన శివకుమార్ ఇచ్చే స్టేట్‌మెంట్ ఈ కేసులో ఎవరి పాత్రను బయటపెడుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# అంతరిక్షంలో హైదరాబాద్ కీర్తి

**శ్రీహరికోటకు 'విక్రమ్-1' పయనం**

**జెండా ఊపి సాగనంపిన సీఎం రేవంత్ రెడ్డి**

**దేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్**

**శంషాబాద్ స్కైరూట్ సంస్థలో సందడి**

**త్వరలోనే నింగిలోకి 'విక్రమ్'**



భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో సరికొత్త అధ్యాయానికి హైదరాబాద్ వేదికైంది. నగరానికి చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్' రూపొందించిన భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1' తన అంతిమ ప్రయాణాన్ని ప్రారంభించింది. శనివారం శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని స్కైరూట్ మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ రాకెట్‌ను జెండా ఊపి శ్రీహరికోటకు పంపారు. ప్రీ-ఫ్లైట్ పరీక్షలన్నింటినీ విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ రాకెట్, తదుపరి ప్రయోగం కోసం నెల్లూరు జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (ూనాూ=)కు చేరుకోనుంది.

**స్వదేశీ పరిజ్ఞానం.. అద్భుత సాంకేతికత**

భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ స్మృత్యర్థం 'విక్రమ్-1'గా నామకరణం చేసిన ఈ రాకెట్, పూర్తి స్వదేశీ సాంకేతికతతో 100 శాతం భారతదేశంలోనే తయారైంది. స్కైరూట్ సంస్థను సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాకెట్ తయారీలో వాడిన అత్యాధునిక టెక్నాలజీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాకెట్ తయారీలో కీలక పాత్ర పోషించిన యువ శాస్త్రవేత్తలు, సంస్థ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్ ఒక ఐటీ కేంద్రంగానే కాకుండా, ఇప్పుడు స్పేస్ టెక్నాలజీలోనూ ప్రపంచ స్థాయికి ఎదగడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు.

**తేలికగా.. బలంగా.. 3డీ ప్రింటెడ్ ఇంజన్లతో..**

విక్రమ్-1 రాకెట్ అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం వల్ల ఇది చాలా తేలికగా ఉండటమే కాకుండా అత్యంత పటిష్టంగా ఉంటుంది. అంతేకాకుండా, ఇందులో అత్యాధునిక 3డీ ప్రింటెడ్ ఇంజన్లను వినియోగించారు. సుమారు 300 నుండి 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను 500 కిలోమీటర్ల లో-ఎర్త్ ఆర్బిట్ (రాజూ)లోకి ప్రవేశపెట్టగల సామర్థ్యం ఈ రాకెట్‌కు ఉంది. 2025 నవంబర్‌లో ఆవిష్కరించబడిన ఈ రాకెట్, 2026 ప్రథమార్ధంలోనే నింగిలోకి వెళ్లేందుకు సిద్ధమవుతోంది.

**ప్రైవేట్ రంగంలో మైలురాయి**

భారతదేశంలో అంతరిక్ష రంగాన్ని ప్రైవేట్ భాగస్వామ్యానికి తెరిచిన తర్వాత, ఒక ప్రైవేట్ సంస్థ పూర్తిస్థాయి కమర్షియల్ ఆర్బిటల్ రాకెట్‌ను ప్రయోగానికి పంపడం ఇదే మొదటిసారి. శ్రీహరికోట చేరుకోనున్న విక్రమ్-1, అక్కడ తుది దశ పరీక్షల అనంతరం నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగం విజయవంతమైతే అంతర్జాతీయ వాణిజ్య ఉపగ్రహ ప్రయోగాల మార్కెట్లో హైదరాబాద్ సంస్థలకు సరికొత్త అవకాశాలు లభిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, స్కైరూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి నుంచే 'డిజిటల్' జనగణన

**మీ వివరాలు మీరే నమోదు చేసుకోవచ్చు!**

**మే 10 వరకు సెల్ఫ్-ఎన్యుమరేషన్‌కు అవకాశం..**

**వెబ్ పోర్టల్‌ను ప్రకటించిన భారతీ హోళికెరి**

**తెలంగాణలో తొలిసారి కులగణన..**

**ఇంటింటికీ రానున్న ఎన్యుమరేటర్లు**




తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి జనగణన (జనగణన-2027) ప్రక్రియకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సెల్ఫ్-ఎన్యుమరేషన్' (స్వయం నమోదు) కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతీ హోళికెరి వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె ఈ వివరాలను వెల్లడించారు. డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న ఈ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని వివరించారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఈసారి జనగణనను పూర్తిస్థాయిలో డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా కులగణనను కూడా ఈ ప్రక్రియలో భాగంగా చేపట్టడం విశేషమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజలు నేరుగా జనగణనలో పాల్గొనేందుకు ఈసారి సెల్ఫ్-ఎన్యుమరేషన్ విధానాన్ని ప్రవేశపెట్టామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా https://se.census.gov.in వెబ్ పోర్టల్ ద్వారా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని, అయితే ఇది కేవలం ప్రజల సౌలభ్యం కోసం కల్పించిన సౌకర్యం మాత్రమేనని, తప్పనిసరి కాదని ఆమె స్పష్టం చేశారు. జనగణన ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయనున్నట్లు భారతీ హోళికెరి వివరించారు. మొదటి దశలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటినీ సందర్శించి భవనాలను గుర్తిస్తారని చెప్పారు. ఆస్పత్రులు, బడులు, గుడిసెలు, అద్దె భవనాలు ఇలా భౌగోళికంగా ఉన్న ప్రతి కట్టడాన్ని లెక్కిస్తామని, ఒక భవనంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఇళ్ల గణన కోసం ప్రత్యేకంగా బ్లాకులను విభజించి ఎన్యుమరేటర్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి రెండో దశ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఆ సమయంలో ఎన్యుమరేటర్లు ప్రతి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారని డైరెక్టర్ తెలిపారు. 2027 ఫిబ్రవరి నాటికి అంతా సిద్ధం చేస్తామని, తెలంగాణ భౌగోళిక పరిధిలోని ప్రతి ఇంటినీ లెక్కిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూడా ఎన్యుమరేటర్లకు సహకరించి ఖచ్చితమైన సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీని బలోపేతం చేయడమే లక్ష్యం: పొన్నం

తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. శనివారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల చిరకాల స్వప్నమని, దాన్ని తాము నెరవేర్చామని పేర్కొన్నారు. అలాగే కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి అంశాలపై ఆర్టీసీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ నిర్ణయాలను చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని నిర్ణయించారని.. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కేడర్ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందం సుమారు 15 గంటలపాటు కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలనూ కూడా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేసినా, వారి డిమాండ్లు నెరవేర్చలేదని విమర్శించారు. ఆ సమయంలో 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవని, వారిని కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని చెప్పారు. సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ శవ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు సరికాదని అభిప్రాయపడ్డారు. 2013 బాండ్లు, 2017 పీఆర్సీ, డీఏలు, సీసీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపులు, కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగాల భర్తీ, కారుణ్య నియామకాలు వంటి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే సర్వీసు నుంచి తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకున్నామని ప్రస్తావించారు. ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ఆర్టీసీ ఒక లైఫ్ లైన్‌లా పనిచేస్తోందని మంత్రి పొన్న ప్రభాకర్ పేర్కొన్నారు.

# మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

- ఇంకా అజ్ఞాతంలోనే గణపతి తదితరులు
- తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి



తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఒఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐ÷ూజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నాయని డీజీపీ తెలిపారు. నజీవన స్రవంతిలో చేరి తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను పొందాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసుల సమర్థవంతమైన పనితీరు వల్ల మొత్తం 818 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన పునరావాస ప్యాకేజీలు, పోలీసులు సాగిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల అడవి బాట పట్టిన వారు తిరిగి ఇంటికి చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ భారీ లొంగుబాటుతో రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావం మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# పోతుగల్లో ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ కార్యక్రమం






**ముస్తాబాద్/ ఏప్రిల్ 25 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత మరియు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాల మేరకు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 25, 2026 " అనే నినాదంతో మలేరియా అంతం చేద్దాం- ఆరోగ్యమైన (సమాజాన్ని) నిర్మిద్దాం అనే నినాదంతో ముస్తాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవం అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మలేరియా ను జయిద్దాం- ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేద్దాం మలేరియా అంతం చేసే దిశగా ప్రణాళికతో ముందుకు వెళ్దాం ముందు జాగ్రత్తలతోటే మలేరియాను జయించ వచ్చు మలేరియా నివారణ పాటించవలసిన ముఖ్యమైన చర్యలు ఇళ్లల్లో, పరిసరాలలో నీటి నిల్వ ఉండకుండా చూడాలని, నీటి ట్యాంకులు, డబ్బాలు మూతలతో మూసి ఉంచాలని, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి నిల్వ తొట్టిలు కనీసం వారమునకు ఒక్కోసారి శుభ్రం చేసుకోవాల్సిందిగా దీని ద్వారా లార్వా వృద్ధి చెందుతుందని దోమతెరలు వాడాలని, ఇంటి కిటికీలకు మెష్ డోర్లు బిగించాలని, దోమలు పెరగకుండా నివారణ కొరకు మందులు స్ప్రే చేయాలని ఒకవేళ దోమ కాటు వల్ల వణుకు జ్వరం , తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, వాంతులు అలసట అంటే వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తప రీక్ష చేసుకోవాల్సిందిగా సూచిస్తూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలలో విధిగా మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటిం చవలసిందిగా ఏఎన్ఎంలకు ఆశలకు సూచించినారు. ఈ సందర్భంగా మనమంతా కలిసి మలేరియా రహిత జిల్లాను నిర్మించాలని, అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ నహిమ, పోతుగల్ ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ఆఫీ జ, డాక్టర్ గీతాంజలి, డిప్యూటీ డిఎం ఓ రాజ్ కుమార్ మరియు సూపర్వైజర్లు, ఎమ్మెల్ హెచ్పీలు ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు

# మద్దికుంటలో మే డే కార్మిక కరపత్ర ఆవిష్కరణ

**ముస్తాబాద్/ ఏప్రిల్ 25 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము మద్దికుంట గ్రామంలో మే డే కరపత్రని కార్మిక రాష్ట్ర కమిటీ సభ్యులు గీత భిక్షపతి కార్మికులతో కలిసి కరపత్రం ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే డే కార్యక్రమాన్ని ప్రపంచ కార్మిక దినోత్సవం గా ఘనంగా నిర్వహించుకు అమెరికాలో చికాగో నగరంలో ఆరుగురు కార్మికులు అమరులై తెల్ల గడ్డ వారి వారి రక్తం మరకలతో ఎర్రగుడ్డ గా మారి ఆ ఎర్రగడ్డ ఎర్ర జెండాగా ఈ మేడే రోజు జరుపుకు ంటారని ఆరుగురి మరణమే ఎనిమిది గంటల పని విధానం కోసం పోరాడి తీసుకొచ్చిన చట్టాలను 19 96లో వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసుకొని వెల్ఫేర్ బోర్డులో ఉన్న డబ్బులు భవన నిర్మాణ కార్మికుల శ్రేయపంలో సమకూర్చిన డబ్బులు వారి సంక్షేమ పథకాల కోసమే వాడాలి కానీ ఈ ప్రభుత్వాలు వేరే రంగాలకు ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవడం జరుగుతుంది ఎందుకంటే ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం వల్ల కార్మికునికి తీరని దెబ్బ ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం దాదాపు రెండు సంవత్సరాల పైచిలుకు గడుస్తుంది సంవత్సరాలు కార్మికులకి ఎలాంటి సంక్షేమ పథకాలు అందరు




లేకపోవడం విడ్డూరమని మద్దికుంట గ్రామ కార్మికులు కర్షకులు హమాలి రంగం భవన నిర్మాణం రంగం గ్రామపంచాయతీ కార్మికులు ప్రజలు మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మద్దికుంట గ్రామ ప్రజలు కార్మికులు పాల్గొన్నవారు మహిళలు సంఘం దేవయ్య పిట్ల రాజు శ్రీనివాస్ పలువురు కార్మికులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# వేములవాడలో ఘనంగా ఆర్టీసీ కార్మికుల సంబరాలు: సీఎం రేవంత్ రెడ్డి, ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలభిషేకం





**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 25** తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించడంతో వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద కార్మికులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. గత మూడు రోజులుగా కొనసాగుతున్న సమ్మెపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మికులు కోరిన 32 డిమాండ్లలో 29 డిమాండ్లను పరిష్కరిస్తున్నట్లు ప్రకటించడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిపో ఎదుట బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్న కార్మికులు తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. అనంతరం ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు మరియు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కార్మికులు ఘనంగా క్షీరాభిషేకం చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించడం సంతోషదా యకమని తమకు అండగా నిలిచిన ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భం గా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వమని వారు కొనియాడారు. విజయోత్సవ అనంతరం కార్మికులు తమ తోటి కార్మికుడు శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సమ్మె కాలంలో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన శంకర్ గౌడ్ మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల గోడును విన్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇకపై విధుల్లో మరింత బాధ్యతగా పనిచేస్తామని కార్మికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డిపో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడే వేడుకలను విజయవంతం చేయండి: సిఐటియు పిలుపు

**బోయిన్‌పల్లి మండలం/ ప్రజాదివాస్ ఏప్రిల్ 25** బోయిన్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న మేడే వేడుకలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శనివారం మండలంలోని వరదవెల్లి గ్రామంలో హమాలి కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు పక్షాన మేడే గోడ పత్రిక (కరపత్రం) విడుదల చేశారు.ఈ సందర్భం గా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ.. మే 1వ తేదీన మండల కేంద్రంలో నిర్వహించే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్మిక వర్గ పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలని, ఈ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు మందల శంకర్, వనపర్తి రవి, లింగంపల్లి కనకయ్య, ప్రభాకర్, రాజయ్య, మల్లేశం, తిరుపతి తదితరులు




# పెద్దపల్లి లో మే 6, 2026న జాబ్ మేళా -- యువత నమోదు చేసుకోవాలి




**పెద్దపల్లి ఏప్రిల్ 25 ప్రజా దివాస్** "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ (యూత్ ట స్పోర్ట్స్)" లో భాగంగా, మే 6, 2026న పెద్దపల్లి జిల్లాలో జాబ్ మేళా నిర్వహించబడుతుంది.ఈ మేళాలో మ్యానుఫాక్చరింగ్, ఐటీ, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, ఫైనాన్స్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, కస్టమర్ సర్వీసెస్ వంటి విభాగాల్లో ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 250० కంపెనీలు పాల్గొంటాయి.ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ అర్హత కలిగిన వారు (ఫ్రెషర్స్ ట అనుభవం ఉన్న వారు) ఈ మేళాలో పాల్గొనవచ్చు.ఆసక్తి గల యువత ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి:?? mN¼{¡|Ómdt ://డేట్ –టాస్క్ .వాళ్ళేరో .కమ్ /కాండిడేట్ /రిజిస్టర్ నమోదు చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ వివరాలు ూమీూ/జుఝుఅశ్రీ ద్వారా దజేయబడతాయి.అర్హులైన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడమైనది.

# పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేసేలా నిధులు కేటాయించాలి

**-కేంద్రమంత్రి బండి సంజయ్ కి వినతి..**



**పెద్దపల్లి, ఏప్రిల్25:** ప్రజా దివాస్ ‾జిల్లాలోని పర్యాటక, పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేసేలా నిధులు కేటాయించాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ కు బిసి సంఘం నేతలు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం జాతీయ కోఆర్డినేటర్, సామాజిక ఉద్యమకారుడు ఆకుల స్వామీ వివేక్ పటేల్ మాట్లాడుతూ, పర్యాట కాభివృద్ధికి నోచుకొని పెద్దపల్లికి ప్రత్యేక పర్యాటక ప్యాకేజీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని రామగిరిఖిల్లా, ధూళికట్ట బౌద్ధస్తూపం, సబ్బితం జలపాతం, ఓదెల మల్లన్న దేవాలయం, రామునిగుండాల వంటి పర్యాటక, పుణ్యక్షేత్రాలు అభివృద్ధి చేసేలా నిధులు కేటాయించాలని కోరారు. తమ కోరిక మేరకు స్పందించిన మంత్రి పర్యాటక అభివృద్ధి కొరకు తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నట్లు వివేక్ పటేల్ తెలిపారు.

# ఇంచార్జీ కార్మిక శాఖాధికారిగా రఫీ బాధ్యతల స్వీకరణ



**పెద్దపల్లి, ఏప్రిల్25 ప్రజా దివాస్** పెద్దపల్లి ఇంచార్జీ కార్మికశాఖ అధికారిగా మహమ్మద్ రఫీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం రఫీ కరిం నగర్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో పెద్దపల్లి కార్మికశాఖ అధికారినిగా వ్యవహరించిన హేమలతను కార్మికశాఖ స్పెషల్ కమీషనర్ పమేళ సత్పతి సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ బాధ్యతలు చేపట్టిన రఫీ మాట్లాడుతూ, పెండింగులో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేస్తానని, ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇదిలా ఉండగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు కార్మిక సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ఐఓ జిల్లా కాన్ఫరెన్స్ విజయవంతం చేయండి

**--జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ముజైపుద్దీన్ పిలుపు**




**పెద్దపల్లి, ఏప్రిల్25: ప్రజా దివాస్** స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే పెద్దపల్లి జిల్లా కాన్ఫరెన్సును విజయవంతం చేయాలని ఎస్ఐఓ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ముజైపుద్దీన్ పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఆదివారం సాయంత్రం 6గంటలకు ఎంబీ గార్డెనులో జరిగే సమావేశానికి యువత పెద్దసంఖ్యలో హాజరుకావాలన్నారు. ప్రస్తుతం యువత అక్షరాస్యతలో వెనకబాటు, లక్ష్యరాహిత్యం, నిరుద్యోగ భయం, సోషల్ మీడియా దుర్వినియోగం, నైతిక విలువల నుండి దూరమైతున్నారన్నారు. ఎంతో ప్రతిభ ఉన్నప్పటికి సరైన మార్గదర్శకత్వం లేకపోవడంతో తమ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో యువతక ు దిశానిర్ధేశం చేసి వారు భవిష్యత్‌లో స్పష్టమైన జీవిత లక్ష్యాన్ని ఏర్పరుచుకోని, నైతికవిలువలు, సామాజిక బ్యాధ్యతతో కూడిన జీవిన విధానాన్ని అనుసరించేలా జాతీయ, రాష్ట్రస్థాయి ప్రముఖ నాయకుల ప్రసంగాలతో యువతకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఈ సదావకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ఆతిఫ్, సయ్యద్ నస్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా దివాస్** కూసుమంచి మండలం లోక్య తండ సర్పంచ్ వడిత్య వెంకటేష్ నాయక్ జన్మదిన వేడుకలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా మంత్రి వెంకటేష్ నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజ ేస్తూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆశీర్వదించారు. గ్రామాభివృద్ధి పట్ల ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలం నాయకులు, సర్పంచులు, పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# సి ఐ టి యు జిల్లా నాయకుడు కు జోహార్లు



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా దివాస్** ఖమ్మం రూరల్ మండలం తెల్లాదారుపల్లి గ్రామానికి చెందిన భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయ ుకుడు మేడికొండ నాగేశ్వరావు బ్రైన్ స్ట్రోక్ తో శుక్రవారం రాత్రి మృతి చెంద ారు. ఈ విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మేడికొండ నాగేశ్వరరావు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఆ కుటుంబ సభ్యులకు ప్రాగడ సానుభూతిని తెలియజేశారు. సంఘం గౌరవ అధ్యక్షుడు తాళ్ళూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతు నాగేశ్వరావు పాలేరు డివిజన్ పరిదిలో కార్మికులను నిత్యం కలిసి వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం బలోపేతం కోసం కృషి చేచారని నాగేశ్వరావు మరణం సంఘానికి మరియు వారి కుటుంబ సభ్యులకు తీరని లొటు అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పడిశాల శేషయ్య, బుక్యా హుషేన్, సంఘం నాయకులు, సభ్యులు శానం కృష్ణ, పందిరి శ్రీను, వెంకన్న, అంతోటి పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామా శీను కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నేలపట్ల గ్రామ సర్పంచ్ నూకల శోభన్ బాబు

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా దివాస్** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామా శీను పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా



నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో కూసుమంచి మండలం నేలపట్ల గ్రామ సర్పంచ్ నూ కల శోభన్ బాబు హాజరై రామా శీనుకి శాలువా కప్పి బొకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

## - రేవంత్ సర్కార్ పై నరసింహులగూడెం మాజీ ఎంపీటీసీ బజ్జురి రాంరెడ్డి ఫైర్



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా దివాస్** ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికగా మారిందని కూసుమంచి మండలం నరసింహులగూడెం మాజీ ఎంపీటీసీ బజ్జురి రాంరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ తీర్పుతోనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోవాలని ఆయన సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాంరెడ్డి పలు కీలక ఆరోపణలు చేశారు. తెలంగాణ ప్రాణాధారం గా భావించే కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. ప్రాజెక్టుపై అవాస్తవాలు ప్రచారం చేసినవారు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ వద్ద తలెత్తిన సాంకేతిక సకాలంలో పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రని ఆరోపించారు. ఇంజనీర్లు సమస్యలపై ఫిర్యాదు చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ ను ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసించి నప్పటికీ, గత ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేసిందని విమర్శించారు. ప్రాజెక్ట్ వ్యయంపై అవినీతి ఆరోపణలు కూడా అ సత్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో, వివిధ సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేం దుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని కాంగ్రెస్ పై మండిపడ్డారు. అయితే, హైకోర్టు తీర్పుతో నిజాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. ఘోష్ కమిషన్ నివేదిం నేపథ్యంలో ఇరిగేషన్ ఇంజినీర్లకు జారీ చేసిన క్రమశిక్షణ చర్యల నోటీసులను వెంటనే ఉపసంహరించు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**....రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ప్రతి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి**

**ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం మంచి పరిపాలనకు నిదర్శనం**

**ప్రజాదర్బార్‌లో సమస్యలు స్వీకరించి త్వరితగతిన పరిష్కారం**

**నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**






**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా దివాస్** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లకు పైగా కాలంగా ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. గతంలో ప్రజలు అధికారుల చుట్టూ తిరిగే వారని, ప్రస్తుతం ఇందిరమ్మ పాలనలో అధికారులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమే పరిమితమని, అనంతరం ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై పారదర్శకంగా వివరాలు తెలియజేస్తూ పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను వారం, నెల, మూడు నెలల వ్యవధిలో పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించి చర్యలు తీసుకుంటా మని మంత్రి తెలిపారు. ఏప్రిల్ 27 నుంచి ప్రతి ఉమ్మడి జిల్లా పరిధి లో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి రెవెన్యూ, హౌజింగ్ శాఖల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. వేసవి కాలంలో త్రాగునీరు, విద్యుత్ సమస్యల నివారణకు చర్యలు తీసుకున్నామని, ప్రతి గ్రామంలోని సమస్యలనుప రిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. న్యాయమైన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని మంత్రి భరోసా ఇచ్చారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ మంత్రివర్యులు, వివిధ శాఖల అధికారులు ఒకే వేదికపై ప్రజల ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారంపై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను గ్రామ వారీగా గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నా మని అన్నారు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించడం మంచి పరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. రాయిగూడెం, అజయ్‌తండా, చెరువు మాదారం, మంగాపురం తండా, అప్పల నరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి ముఖాముఖి భేటీ అయ్యారు. ప్రజాదర్బార్ లో సమస్యలువింటూ అర్జీలు స్వీకరించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరికి తీసుకెళ్తున్నామని తెలిపారు. మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, క్లస్టర్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. క్లస్టర్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను అదే చోట పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, పెండింగ్ పెన్షన్లు, తదితర అంశాలను గుర్తించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ ధ్యేయమని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఇళ్లులు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం తొలి దశలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని, త్వరలో మరొక దశ ఇళ్లు మంజూరు చేయనున్నామని పేర్కొన్నారు. భూభారతి ద్వారా అనేక భూ సమస్యలు పరిష్కరించా మని, మిగిలిన సాదాబైనామా సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, మండల ప్రత్యేక అధికారి, వివిధ శాఖల ఉన్నతాధికారుకు, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కూసుమంచి మండలంలోని 41 గ్రామపంచాయతీ నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ప్రజా దివాస్** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఈ నెల 27వ తేదీన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా మరియు మండల స్థాయిలో నిర్వహిం చబడే పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కూసుమంచి మండలంలోని 41 గ్రామపంచా యతీలలో ఘనంగా, విజయ వంతంగా నిర్వహించవలసిందిగా బిఆర్ఎస్ పార్టీ కూసుమంచి మండల అధ్యక్షులు వేముల వీరయ్య కోరారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దలు కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ మరియు ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పిలుపు మేరకు మరియు పాలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి కందాళ ఉపేందర్ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండలంలోని అన్ని గ్రామపంచా యతీల గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సొసైటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, గ్రామ మరియు మండల నాయకులు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

సూచనలు:-



అన్ని గద్దెలు మరియు జెండా పైపులకు కొత్తగా రంగులు వేయాలి. కొత్త జెండాలను ఉపయోగించాలి. గద్దెలు లేని చోట అవకాశం ఉంటే కొత్తగా నిర్మించి జెండా ఆవిష్కరణ జరపాలి. కార్యక్రమం అనంతరం ఫోటోలు మరియు వివరాలను జిల్లా పార్టీ కార్యాలయానికి పంపించాలి.